RNI REG.NO. TELTEL/2021/83468

R. REPUBLIC HINDUSTAN

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 ఆదిలాబాద్ సంచిక : 305 శనివారం 23 నవంబర్ 2024

పేజీలు : 4

వెల : 5/-

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER
( NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN



## ముగిసిన మోదీ విదేశీ పర్యటన

- స్వదేశానికి పయనం
- తాజాగా ఐదు రోజుల విదేశీ పర్యటను ముగించుకొని మోదీ స్వదేశానికి పయనమయ్యారు
- 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం.
- పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

## న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి

# మూలస్తంభం



- ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోంది
- సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది
- భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారింది
- పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరం

హైదరాబాద్

ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు. కామన్వెల్త్ మెడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్- 2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "న్యాయవ్యవస్థ మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. కానీ, భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారింది. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరం. మధ్యవర్తిత్వం, చర్చల ద్వారా వీలైనంత త్వరగా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలి. అలా చేయడం - మిగతా3లో




## అదానీ అరెస్టయితే ప్రధాని రాజీనామా తప్పదు

- అదానీ లంచం వ్యవహారంలో కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన టీపీసీసీ చీఫ్..
- అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమీ ఇవ్వలేదు
- నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటాం
- అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉంది
- అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్

హైదరాబాద్

దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన - మిగతా3లో

## ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన సంక్షోభం



- ముంచుకొస్తున్న ముప్పు.. కలిసికట్టుగా పరిష్కారం కనుగొనాలి
- మన పిల్లల భవిష్యత్తు, పెద్దల ఆరోగ్యం, పర్యావరణం, ఆర్థిక విపత్తుతో పాటు అనేకమంది జీవితాలపై ప్రభావం చూపుతుంది
- "వాతావరణ కాలుష్యం వల్ల పేద ప్రజానీకం ఎక్కువగా ప్రభావితమవుతున్నారు
- ఢిల్లీ వాయు కాలుష్యంపై స్పందించిన రాహుల్ గాంధీ
- ఉత్తర భారతంలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోంది
- పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి, పరిష్కారం కనుగొనాలని సూచన
- రాజకీయ విమర్శలకు సమయం కాదన్న రాహుల్ గాంధీ



## డిసెంబరు 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అప్పుడే మంత్రి విస్తరణ?
- అసెంబ్లీ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం
- డిసెంబరు 07లోపు మంత్రివర్గ విస్తరణ
- కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ అనుమతి అవసరం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు డిసెంబరు 9వ తేదీ నుంచి జరిగే అవకాశాలు ఉన్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో నూతన రెవెన్యూ చట్టం చేయనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలన్నింటికీ చరమగీతం పాడేందుకు కొత్త ఆర్వోఆర్(రికార్డ్? ఆఫ్? రైట్స్) చట్టాన్ని తీసుకొస్తామన్నారు. దీనిపై సభలో చర్చ పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ధరణి చట్టాన్ని ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వంలోని వారు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. రంగనాయకసాగర్ భూసేకరణ - మిగతా3లో

## నిజ్జర్ హత్య కేసులో మీడియా కథనంపై కెనడా యూటర్న్

- కెనడా ప్రభుత్వం అలాంటి అభియోగాలు చేయలేదు
- అలాంటి సాక్ష్యాలు కూడా తమ వద్ద లేవు
- గ్లోబ్ అండ్ మెయిల్ ప్రచురించిన నివేదికను తాము తోసిపుచ్చుతున్నాం
- కెనడాకు చెందిన గ్లోబ్ అండ్ మెయిల్ తాజాగా ఒక కథనాన్ని ప్రచురించింది.



## కొనుగోలు కేంద్రాల్లేక ధాన్యం దళారుల పాలు



- సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైంది
- రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం
- దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు.
- రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్

ఖమ్మం

ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తెలిపారు. ఖమ్మం పర్యటనలో భాగంగా ఖమ్మం పత్తి మార్కెట్‌ను మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి - మిగతా3లో



## దేశంలో అందరి దృష్టి ఇటువైపే...

- మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే
- మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నెల 20తో ముగిసిన పోలింగ్
- నవంబరు 23న ఓట్ల లెక్కింపు
- విజయంపై ఎవరికి వారే ధీమాగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్ కూటముల నేతలు

## జంపింగ్ జంపాగ్‌లకు

# బిగ్ రిలీఫ్

- తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి
- ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు తీర్పు
- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సీజే ధర్మాసనం తీర్పు
- సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసిన సీజే ధర్మాసనం
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలి



హైదరాబాద్

జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో బిగ్ రిలీఫ్ లభించింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిల్ దాఖలైంది. బీఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిపై స్పీకర్ చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై - మిగతా3లో

# నిజ్జర్ హత్య కేసులో మీడియా కథనంపై కెనడా యూటర్న్

**న్యూఢిల్లీ:** ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును ప్రస్తావిస్తూ కెనడా మీడియా వెలువరించిన కథనంపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో జస్టిన్ ట్రూడో ప్రభుత్వం 'యూటర్న్' తీసుకుంది. మీడియో కథనాన్ని తోసిపుచ్చింది. కెనడా ప్రభుత్వం అలాంటి అభియోగాలు చేయలేదని, అలాంటి సాక్ష్యాలు కూడా తమ వద్ద లేవని, గ్లోబ్ అండ్ మెయిల్ ప్రచురించిన నివేదికను తాము తోసిపుచ్చుతున్నామని పేర్కొంది.



కెనడాకు చెందిన గ్లోబ్ అండ్ మెయిల్ తాజాగా ఒక కథనాన్ని ప్రచురించింది. ఇందులో పేరు చెప్పని కెనడా అధికారిని ఉటంకిస్తూ వార్తను పబ్లిష్ చేసింది. "సిక్కు వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కుట్ర గురించి నరేంద్ర మోదీకి తెలుసు. భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌కు కూడా తెలుసు" అని ఆ కథనం పేర్కొంది. దీనిపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా మండిపడింది. కెనడా అర్ధంపర్ధం లేని ఆరోపణలు చేస్తోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణదీర్ జైశ్వాల్ ఖండించారు. సాధారణంగా తాము మీడియా కథనాలకు స్పందించమని, అయితే కెనడా ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ కథనం రావడంపై స్పందించాల్సి వచ్చిందని అన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలతో ఇప్పటికే దెబ్బతిన్న సంబంధాలను మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరించింది.

**అబ్బే..అది మా వైఖరి కాదు**

కెనడా కథనంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసిన కొద్ది గంటలకే జస్టిన్ ట్రుడో ప్రభుత్వం స్పందించింది. మీడియా కథనం తమ ప్రభుత్వ స్పందన కాదని తెలిపింది. కేవల ఊహాగానాలు, తప్పుడు సమాచారంతో ఉన్న కథనమని పేర్కొంది. కెనడాలో సీరియస్ క్రిమినల్ కార్యకలాపాల్లో ప్రధాని మోదీ, జైశంకర్, దోవల్ ప్రమేయం ఉన్నట్టు తామెప్పుడూ చెప్పలేదని, అలాంటి సాక్ష్యాల గురించి కూడా తమకు తెలియదని వివరణ ఇచ్చింది. ఖలిస్థాన్ ఉద్యమంలో కీలక వ్యక్తి అయిన నిజ్జర్ 2023 జూన్‌లో కెనడాలో హత్యకు గురయ్యాడు. ఇది కెనడా-భారత్ మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. నిజ్జర్ హత్య కేసులో ఇండియా ప్రమేయం ఉందని కెనడా ఆరోపించడంతో పాటు భారత దౌత్యవేత్తలను బహిష్కరించింది. ఇందుకు ప్రతిగా కెనడా దౌత్యవేత్తలను దేశం నుంచి భారత్ పంపించేసింది. భారత హైకమిషనర్ పేరును కూడా కెనడా ప్రస్తావించడం మరింత పెద్ద వివాదంగా మారింది

మోడీనే టార్గెట్ చేసిన ట్రుడో..

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్వార్థంతో భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఖలిస్తానీ ఉగ్రవాది, సిక్కు వేర్పాటు వాది అయిన హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఏడాది క్రితం కెనడాలో హత్యకు గురయ్యాడు. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హత్య ఉందని కెనడా ప్రధాని ట్రూడో ఆరోపించారు. దీనిని భారత్ నాడే ఖండించింది. సాక్షాలు ఉంటే ఇవ్వాలని సూచించింది. ఏడాదిపాటు మౌనంగా ఉన్న కెనడా.. తాజాగా ఈ విషయాన్ని తెరపైకి తెచ్చి.. భారత రాయబారులను విచారణ చేసేందుకు సిద్ధమైంది. వెంటనే అప్రమత్తమైన భారత్.. కెనడాలోని భారత రాయబారులను వెనక్కి పిలిపించింది. భారత్‌లోని కెనడా రాయబారులను ఇక్కడి నుంచి బహిష్కరించింది. దీంతో దౌత్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో కెనడా.. భారత్ విషయాలను అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్ పత్రికకు అందించి కథనాలు రాయించింది. అంతటితో ఆగకుండా నిజ్జర్ హత్య గురించి భారత హోం మంత్రి అమిత్‌షాకు ముందే తెలుసని ఆరోపించింది.పాకిస్తాన్ తరహాలో భారత్‌తో గిచ్చి కయ్యం పెట్టుకోవాలని చూస్తున్న కెనడా ప్రధాని ట్రూడో తాజాగా మరోమారు కెనడా పత్రిలో భారత ప్రధాని మోదీపై ఓ కథనం రాయించారు. అందులో నిజ్జర్ హత్య గురించి భారత ప్రధాని మోదీకి ముందే తెలుసని రాసుకొచ్చింది. ఈ కథనాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో గెలవడానికి భారతీయులను తమవైపు తిప్పుకోవడానికి కెనడా ప్రధాని చేస్తున్న చీఫ్ ట్రిక్స్‌లో ఇది ఒకటి అయింది.ఇక కెనడా కథనంపై భారత విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. తాము సాధారణంగా మీడియాలో వచ్చే కథనాలపై స్పందిరమని, కొన్ని అసత్య ప్రకటనల నేపథ్యంలో స్పందించాల్సి వస్తోందన్నారు. నిరాధారమైన ఇలాంటి కథనాలు హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఇలాంటి వార్తలకు అధికారుల జవాబు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇలాంటి కథనాలతో రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత దెబ్బతీస్తాయని తెలిపారు.

## బీఎస్ఎన్ఎల్ వైపు ప్రజల చూపు




**ముంబై :** టారిఫ్‌లను ఖరీదైనవిగా మార్చిన తర్వాత టెలికాం కంపెనీలు నిరంతరం ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ నెల చందాదారుల డేటాను విడుదల చేసింది. ట్రాయ్ విడుదల చేసిన డేటాను చూస్తుంటే, జియో, ఎయిర్ టెల్, ఐడియా కంపెనీల పరిస్థితి చాలా దారుణంగా ఉందని స్పష్టమవుతోంది. మరోవైపు ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ లాభపడుతోంది. సెప్టెంబరు నెలలో టెలికాం కంపెనీలు కోటి మందికి పైగా సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయినట్లు తెలుస్తోంది.సెప్టెంబర్ నెలలో భారతీ ఎయిర్‌టెల్ 14 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, వోడాఫోన్ ఐడియా 15 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల కంటే ముఖేష్ అంబానీకి చెందిన టెలికాం కంపెనీ రిలయన్స్ జియో భారీ నష్టాలను చవిచూసింది. సెప్టెంబర్ నెలలో జియో దాదాపు 79 లక్షల మంది సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయింది. అంటే ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పోలిస్తే జియో పరిస్థితి మరింత దారుణంగా మారిందని తెలిసిపోతుంది. రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ మళ్లీ ప్రజల విశ్వాసాన్ని పొందాలంటే, కంపెనీ తన వ్యూహాన్ని కొంచెం మార్చుకోవాలి. టారిఫ్ పెంపు కారణంగా కోపంతో ఉన్న వినియోగదారులు బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నారు. ఎందుకంటే బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌లు చాలా చౌకగా ఉంటాయి. దీని నుండి జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా వినియోగదారులను మళ్లీ నెట్‌వర్క్‌కి కనెక్ట్ చేయవలసి వస్తే, ప్లాన్‌లను చౌకగా చేయవలసి ఉంటుందని స్పష్టమవుతుంది. లేదంటే వినియోగదారులు తక్కువ ధరకు ప్లాన్‌లను అందించాల్సి ఉంటుంది.ఒకప్పుడు అందరూ ప్రైవేట్ కంపెనీలతో సహవాసం చేసేవారు. కానీ టారిఫ్‌ల పెంపు తర్వాత ఆట మొత్తం మారిపోయింది. ఒకవైపు ఠితీబివశ్రీ, ఏతినీ, ఎతి టారిఫ్ పెంపును ప్రకటించగా, మరోవైపు ఖాఔఒ కంపెనీ టారిఫ్‌లను పెంచదని స్పష్టం చేసింది. క్రమంగా ప్రజలు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కి కనెక్ట్ అవ్వడానికి ఇదే కారణం. సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయే బదులు బీఎస్ఎన్ఎల్ సెప్టెంబరులో 8 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్‌లను నెట్‌వర్క్‌లోకి చేర్చుకుంది. దీంతో బీఎస్ఎన్ఎల్‌కు మంచి రోజులు వస్తున్నాయి. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్‌ను కొన్ని ప్రాంతాల్లో ఉంది. పూర్తి స్థాయిలో తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. అంతేకాకుండా 5జీ నెట్‌వర్క్‌ను కూడా త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వేగంగా పనులు కొనసాగుతున్నాయి.

# 5నెలల ముందే ఆప్ పేర్లు ప్రకటన

**న్యూఢిల్లీ :** అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పురుడు పోసుకుంది. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో ఈ పార్టీని ప్రారంభించారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు షాక్ ఇచ్చి.. ప్రారంభించిన ఏడాదికే ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది ఆప్. పార్టీ అధినేత కేజ్రీవాల్ ఢిల్లీకి మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత పంజాబ్‌లోనూ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. ఉత్తర భారత దేవంలోని గోవా, గుజరాత్, హర్యాన, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలోనూ పోటీ చేసిన ఆప్.. ఎన్నికల నిబంధనల మేరకు ఓట్లు సాధించి జాతీయ పార్టీగా కూడా గుర్తింపు పొందింది. ఇక ఎన్నికల వేళ.. అరవింద్ కేజ్రీవాల్ నుసరించే వ్యూహాలు భిన్నంగా ఉంటాయి. రాజకీయాల్లో ఆరితేరిన నేతలకు భిన్నంగా కేజ్రీవాల్ ఆలోచిస్తారు. వ్యూహాలు రచిస్తారు. పంజాబ్ ఎన్నికల్లో ఆయన సీఎం అభ్యర్థిని ప్రజల అభిప్రాయం మేరకే ఎంపిక చేశారు. ఈమేరకు టెర్నాలజీ సాయంతో ఓటింగ్ కోరారు. ఆప్ విధానాలు నచ్చి వివిధ పార్టీల నేతలు కూడా అందులో చేరారు. ఇక పంజాబ్‌లో కూడా ప్రస్తుతం ఆప్ అధికారంలో ఉంది.ఢిల్లీ మద్యం కుంభకోణంలో చిక్కుకున్న అర్వింద్ కేజ్రీవాల్ నాలుగు నెలలు జైల్లో ఉన్నారు. సీఎంగా జైలు నుంచే పాలన సాగించారు. అయితే బెయిల్ మంజూరైన తర్వాత సీఎం పదవికి రాజీరామా చేశారు. అతిషిని తన వారసురాలుగా సీంఎ కుర్చీలో కూర్చోబెట్టారు. ఇదిలా ఉంటే.. ఢిల్లీలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలో కోసమే పార్టీని మరింత బలోపేతం చేయడానికి అరవింద్ కే జ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే పార్టీ కోసం ఢిల్లీలో పాదయాత్ర కూడా చేస్తారని ఆ పార్టీ నేతలు తెలిపారు. కానీ, పాదయాత్ర చేయలేదు. ప్రస్తుతం ఢిల్లీ




ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. కానీ, అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. పార్టీ తరఫున వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తొలి జాబితాను విడుదల చేశారు. ఇందులో 11 మంది పేర్లు ఉన్నాయి. దీంతో ఢిల్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన తొలి పార్టీగా ఆప్ నిలిచింది. ఇక కేజ్రీవాల్ ప్రకటించిన ఆఫ్ ఫస్ట్ లిస్ట్‌లో ఛత్తర్పూర్ నుంచి బ్రహ్మ సింగ్, తన్వార్, కిరాడి నుంచి అనిల్ ఝా, విశ్వాస్‌నగర్ నుంచి దీపక్ సింగ్లా, రోహతాన్ నగర్ నుంచి సరితాసింగ్, లక్ష్మీనగర్ నుంచి బీబీ.త్యాగి, బదార్పూర్ నుంచి రామ్ సింగ్, సీలన్‌పూర్ నుంచి జుబీర్ చౌధురి, సీమాపురి నుంఇ వీర్ సింగ్ ధిగాన్, హోండా నుంచి గౌరవ్‌శర్మ, కర్వాల్ నగర్ నుంచి మనోజ్ త్యాగి, మాటియాల నుంచి సోమేష్ షౌకీన్ పేర్లు ప్రకటించారు. 11 మందిలో ఆరుగురు కాంగ్రెస్. బీజేపీ నుంచి ఆప్‌లో చేరిన వారే ఉన్నారు. బీజేపీ మాజీ నేతలు బ్రహ్మసింగ్ తన్వర్, అనిల్ ఝా, బీబీ త్యాగితోపాటు కాంగ్రెస్ మాజీ నాయకులు చైదరి జుబేర్ అహ్మద్, వీర్ ధింగన్, సుముష్ సోకీన్లను అభ్యర్థులుగా కేజ్రీవాల్ ప్రకటించారు. ముగ్గురు సిట్టింగ్‌కు కేజ్రీవాల్ టికెట్ నిరాకరించారు

## ముగిసిన మోదీ విదేశీ పర్యటన



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ముగిసింది. నవంబర్ 16 నుంచి 21 వరకూ రెండు ఖండాల్లోని మూడు దేశాల్లో మోదీ పర్యటించిన విషయం తెలిసిందే. తాజాగా ఐదు రోజుల విదేశీ పర్యటను ముగించుకొని మోదీ స్వదేశానికి పయనమయ్యారు ఇవాళ ఉదయం గయానా నుంచి భారత్‌కు బయల్దేరారు. మోదీ ముందుగా నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈనెల 16 - 17 తేదీల్లో నైజీరియాలో పర్యటించారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. నైజీరియా పర్యటనను ముగించుకొని ప్రధాని బ్రెజిల్ పర్యటనకు వెళ్లారు. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లులా డా సిల్వా ఆధ్వర్యంలో రియోడిజనీరో నగరంలో జరిగిన జీ-20 సదస్సులో పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో పలువురు ప్రపంచ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ఆ తర్వాత మోదీ గయానాకు వెళ్లారు. 56 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఒకరు గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో గయానా అధ్యక్షుడు మొహమ్మద్ అలీతో మోదీ చర్చలు జరిపారు. ఇతర సీనియర్ నాయకులతోనూ సమావేశం అయ్యారు. ఇక ఈ పర్యటనలో మోదీకి అరుదైన గౌరవం లభించింది. గయానా, డొమెనికా దేశాలు తమ అత్యున్నత పురస్కారాలతో ప్రధానిని సత్కరించాయి.

# ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన సంక్షోభం

**న్యూఢిల్లీ:** ఢిల్లీ వాయు కాలుష్యంపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఉత్తర భారతంలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోందని, ఇది జాతీయ అత్యవసర పరిస్థితే అన్నారు. ఇండియా గేట్ వద్ద పర్యావరణవేత్త ఝాతో కలిసి ఆయన మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఎక్స్ సోషల్ మీడియా వేదికపై పోస్ట్ చేశారు.

పార్లమెంట్ సమావేశాల్లో వాయు కాలుష్యంపై చర్చించి సరైన పరిష్కారం కనుగొనాలన్నారు. వాయు కాలుష్యానికి సామాన్యులే ఎక్కువగా బలవుతున్నారన్నారు. చిన్నారులు ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషపూరిత వాతావరణాన్ని శుభ్రం చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. కాలుష్య మేఘాలు వందలాది కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయని, వాటిని తొలగించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ముప్పు ముంచుకొస్తున్నందున ఇది రాజకీయ విమర్శలకు సమయం కాదన్నారు. ప్రభుత్వంతో పాటు సంస్థలు, ప్రజలు, నిపుణులు అంతా కలిసి ముందడుగు వేయాలని సూచించారు. ఉత్తర భారతదేశంలో వాయు కాలుష్యం జాతీయ విపత్తని, ఒకరిపై మరొకరు రాజకీయ నిందారోపణలు చేసుకోకుండా కలిసికట్టుగా దీనికి పరిష్కారం కనుగొనాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన సంక్షోభమని, ఇందువల్ల మన పిల్లల భవిష్యత్తు, పెద్దల ఆరోగ్యం, పర్యావరణం, ఆర్థిక విపత్తుతో పాటు అనేకమంది జీవితాలపై ప్రభావం చూపుతుందని చెప్పారు. ఈ మేరకు పర్యావరణ వేత్త విమ్‌లేందు ఝాతో ఇండియా గేట్ వద్ద జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు."వాతావరణ కాలుష్యం వల్ల పేద ప్రజానీకం ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. తమను చుట్టుముడుతున్న విషగాలుల నుంచి వారు తప్పించుకులేకుంటారు. విషపూరిత వాతావరణం వల్ల పర్యాటకం, గ్లోబల్ రెప్యుటేషన్ తగ్గుతోంది. విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని శుభ్రం చేయాల్సి ఉంది. కాలుష్య మేఘాలు వేలాది కిలోమీటర్లు విస్తరిస్తున్నందున ప్రభుత్వాలు, కంపెనీలు, నిపుణులు, పౌరులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. రాజకీయ నిందారోపణలు చేసుకోకుండా సమష్టి జాతీయ బాధ్యతగా గుర్తించి పరిష్కారం కనుగొనాలి" అని రాహుల్ అన్నారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయని, వాయు కాలుష్య సంక్షోభంపై సమగ్రంగా చర్చించాల్సిన బాధ్యత ఎంపీలపై ఉందని రాహుల్ అన్నారు. దేశం ఎదుర్కొంటున్న ఈ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం కనుగొనాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్తరభారతదేశం లోని పలు ప్రాంతాలు, ముఖ్యంగా ఢిల్లీ, సరిహద్దు సిటీలైన నొయిడా, ఘజియాబాద్, గురుగావ్, ఫరీదాబాద్‌లు గత కొద్ది వారాలుగా తీవ్రవాయికాలుష్యంతో విలవిల్లాడుతున్నారు.



## దేశంలో అందరి దృష్టి ఇటువైపే...



ఈ నెల 20తో మహారాష్ట్ర, ఝార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఝార?ండ్ కు రెండు విడతల్లో పోలింగ్ జరగ్గా, మహారాష్ట్రలో ఒక్క విడతలోనే పోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో, రేపు (నవంబరు 23) ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. దాంతో, దేశవ్యాప్తంగా అందరి దృష్టి ఈ రెండు రాష్ట్రాలపైనే ఉంది. ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఎవరికి వారే విజయం తమదే అని ధీమాగా ఉన్నాయి. కాగా, మహారాష్ట్ర, ఝార?ండ్ రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా... బీజేపీ-శివసేన (షిండే)-ఎన్సీపీ (అజిత్ పవార్) మహాయుతి కూటమి ఓవైపు... కాంగ్రెస్-శివసేన (ఉద్ధవ్ థాకరే)-ఎన్సీపీ (ఎస్ సీపీ)లతో కూడిన మహా వికాస్ అఘాడీ కూటమి మరోవైపు ఎన్నికల్లో హెూరాహెూరీ తలపడ్డాయి. రేపు ఈ పార్టీల అదృష్టం ఎలా ఉండనుందో వెల్లడి కానుంది. ఇక, ఝార?ండ్ లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 81 స్థానాలు ఉండగా... ఈ నెల 13న జరిగిన తొలి విడతలో 43 స్థానాలకు, ఈ నెల 20న జరిగిన రెండో విడతలో 38 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇక్కడ కూడా నువ్వా నేనా అన్నట్టుగా అధికార జేఎంఎం-కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమికి... బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి పోరు జరిగింది. దాంతో కౌంటింగ్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ లో అత్యధికం ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ కూటమిదే విజయం అని వెల్లడైంది. మరి వాస్తవ ఫలితాలు ఎలా ఉంటాయో చూడాలి. ఇక, కొన్ని రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కూడా రేపే జరగనుంది.

# కొనుగోలు కేంద్రాల్లేక ధాన్యం దళారుల పాలు

-మొదటిపేజీ తరువాయి

సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శంకర్, రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు.

రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000 రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ.15,000 కౌలు రైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతు కూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామని కూడా మోసం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లు ఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని హరీశ్‌రావు తెలిపారు.

ముఖ్యమంత్రి మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో. ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు



బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000 రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ.15,000 కౌలు రైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతు కూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామని కూడా మోసం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లు ఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు.

ఒక రైతుకైనా సన్నరగం వడ్లకు బోనస్ వచ్చిందా అని అడుగుతున్నాను. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైంది. సీసీఐ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పెట్టామని చెబుతున్నా, వాస్తవానికి సీసీఐ కేంద్రాలు కనబడడం లేదు. పత్తి సీసీఐ కేంద్రాల్లో 7,000 మెట్రిక్ టన్నులు కొంటే, మార్కెట్లో 15,000 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు జరిగింది. ముఖ్యమంత్రి పత్తి కొనుగోలుపై సమీక్ష చేయడం లేదు. ముఖ్యమంత్రి రు మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో. ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# జంపింగ్ జంపాగ్‌లకు బిగ్ రిలీఫ్

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు సూచించింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, 10వ షెడ్యూల్, అసెంబ్లీ 5 ఏళ్ల గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజే ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు కొట్టివేసింది.

బీఆర్ఎస్ తరఫున గెలిచిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ చేరారు. వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి వివేకానంద్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను స్పీకర్ ముందుంచాలని, విచారణకు తేదీలు నిర్ణయించి 4 వారాల్లో రిజిస్ట్రీకి సమాచారం ఇవ్వాలని సింగిల్ బెంచ్ సెప్టెంబర్ 9వ తేదీన తీర్పు ఇచ్చింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హై కోర్టు ఇవాళ తీర్పు ప్రకటించింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి టైం బాండ్ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. రీజనబుల్ టైంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది.

ఈ తీర్పును సవాల్ చేస్తూ అసెంబ్లీ కార్యదర్శి సీజే



ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్ రావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోపోతే హైకోర్టు జోక్యం చేసుకునే అధికారం ఉంటుందని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు వాదన వినిపించారు.

తగిన నిర్ణయం తీసుకోవాలి : స్పీకర్ స్వయంప్రతిపత్తి కలిగి ఉంటారని ఆయన నిర్ణయం తీసుకోకముందే హైకోర్టు జోక్యం చేసుకోరాదని అసెంబ్లీ కార్యదర్శి తరఫున అడ్వకేట్ జనరల్, పార్టీ మారిన ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ మేరకు ఇరువైపుల న్యాయవాదులు సుప్రీంకోర్టు తీర్పులతో పాటు పలు హైకోర్టులకు సంబంధించిన తీర్పులను ప్రస్తావించారు. ఇరువైపుల ఇది వరకే వాదనలు ముగియడంతో సీజే ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. ఈ రోజు వెలువరించిన తీర్పులో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయాలంటూ అందిన ఫిర్యాదులపై తగిన నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్‌కు సూచిస్తూ పిటిషన్‌లపై విచారణ ముగించింది.

సీజే ధర్మాసనం తీర్పులో కీలక అంశాలు..

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టివేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, 10వ షెడ్యూల్, అసెంబ్లీ ఐదేళ్ల గడువును దృష్టిలో ఉంచుకుని స్పీకర్ తగిన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది.

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదని. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. కాగా బీఆర్ఎస్? నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?ను వీడి కాంగ్రెస్?లో చేరారని.. వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్? శాసన సభ్యులు పాడి కౌశిక్? రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# ఏటా పెరుగుతున్న రిటైర్మెంట్ భారం

**హైదరాబాద్ :** ఆరు గ్యారెంటీల అమలు..సంక్షేమ పథకాలు..అప్పులకు వడ్డీలు-ఇన్‌స్టాల్ మెంట్స్.. ఇలా తలకు మించిన భారంతో అసలే ఆర్థిక కష్టాల్లో ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి ఇప్పుడు టెన్షన్ వచ్చి పడిందట. ఉద్యోగుల రిటైర్మెంట్ టాపిక్ రేవంత్ సర్కార్‌ను కలవర పెడుతోందట. ఈ ఏడాది చివరకు రిటైర్ అవుతున్న 8 వేల మంది ఉద్యోగులతో పాటు వచ్చే ఐదేళ్లలో రిటైరవుతున్న 44 వేల మంది ఉద్యోగులకు బెనిఫిట్స్ ఎలా చెల్లించాలన్న ఆలోచనలో పడింది కాంగ్రెస్ సర్కార్. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల ఏజ్ లిమిట్ 58 నుంచి 61 ఏళ్లకు పెంచారు. వాళ్ల రిటైర్‌మెంట్ గడువు ఈ సర్కార్ హయాంలో ముగుస్తుంది. దీంతో ఒక్కసారిగా రిటైర్ అవుతున్న ఉద్యోగుల భారం రేవంత్ సర్కార్‌పై పడుతుందని అంటున్నారుపదవీ విరమణ తర్వాత ప్రభుత్వ ఉద్యోగికి చెల్లించాల్సిన బెనిఫిట్స్ చాలానే ఉంటాయి. వారి బేసిక్ పేకు అనుగుణంగా ఊఖీం, సీసీఏ, డీఏలను కలుపుకుని మొత్తం వేతనానికి 10 రెట్లు లీవ్ శాలరీ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లీవ్ శాలరీల మొత్తం ఒక్కో ఉద్యోగికి సగటున 8 లక్షల వరకు ఉంటుందట. అలాగే గ్రాట్యుటీ కింద 12 లక్షలు, కమ్యుటేషన్ రూపంలో మరో 20 లక్షల రూపాయలు చెల్లించాలి. వేతనం నుంచి నెలనెలా దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రూప్ ఇన్సురెన్స్, సరెండర్ లీవ్‌లు అన్ని కలుపుకుని ఒక్కో ఉద్యోగికి సగటున 30 నుంచి 50 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ డిసెంబర్ చివరి నాటికి 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ కానున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. 2025 డిసెంబర్ నాటికి దాదాపు 10 వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో 2026, 2027లోనూ దాదాపు 10 వేల మంది చొప్పున ఉద్యోగులు రిటైర్ అవ్వనున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. 2028లో మరో 8 వేల మంది పదవీ విరమణ చేస్తారు. ఇలా రిటైర్డ్ అవుతున్న ఉద్యోగులకు చెల్లించడానికి ప్రభుత్వానికి అదనంగా ప్రతి సంవత్సరం దాదాపు 5 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంటున్నారు అధికారులు. అంటే నెలకు తక్కువలో తక్కువ 400 కోట్లు వీరికే కేటాయించాలన్నమాట. ఈ సంవత్సరం ఇప్పటికే రిటైరైన ఉద్యోగులతో పాటు, ఈ డిసెంబర్‌లో రిటైర్ అవుతున్న ఉద్యోగులకు దాదాపు 3 వేల 200 కోట్ల వరకు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. అసలే ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రభుత్వం రిటైర్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించే పరిస్థితుల్లో లేదని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగుల ఏజ్ లిమిట్‌ను పెంచడమే ఇప్పటి పరిస్థితికి కారణమన్న వాదన వినిపిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 58 నుంచి 61 ఏళ్లకు పెంచారు కేసీఆర్. 2021లో తీసుకున్న ఈ నిర్ణయంతో 2024 మార్చి 31 వరకు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్లు దాదాపు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాళ్లకు ఎలాంటి చెల్లింపులు చేయాల్సిన అవసరం రాలేదు. కేసీఆర్ హయాంలో మూడేళ్ల పాటు రిటైర్మెంట్లు లేకపోవడం..రేవంత్ అధికారంలోకి వచ్చిన 3 నెలల నుంచే పదవీ విరమణలు మొదలవడంతో ఒక్కసారిగా భారం మీద పడుతోందట. రిటైరైన ఉద్యోగులకు బెనిఫిట్స్ పే చేయడం కాంగ్రెస్ సర్కార్‌కు కష్టంగా మారిందట. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 జులైకి సంబంధించిన డీఏ ప్రకటించింది. ఇంకా మరో నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయ్. ఇక కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులు సాధారణ జీవిత బీమా కింద జమ చేసుకున్న ఫండ్స్‌ను వాడుకుంది. ఇప్పుడు రిటైరయ్యే ఉద్యోగులకు వారి జీఎల్ఏ పాటు జీపీఎఫ్ ఇంట్రెస్ట్ కూడా చెల్లించాల్సి వస్తోంది. ఇవన్నీ రేవంత్ ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారాయని తెలుస్తోంది. వచ్చే ఐదేళ్లలో ఏకంగా 44 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. వీళ్లందరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద సగటున 30 లక్షల నుంచి కోటి రూపాయల వరకు చెల్లించాలి. అంటే వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రభుత్వంపై దాదాపు 20 వేల కోట్ల రూపాయల భారం పడొచ్చని అంచనా వేస్తోంది ఆర్థిక శాఖ. అందుకే ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. పక్క రాష్ట్రం ఏపీలో ఉద్యోగుల రిటైర్మెంట్ ఏజ్ 62 ఏళ్లుంటే..తెలంగాణలో 61 ఏళ్లుగా ఉంది. అలా ఏడాది పెంచితే ఎలా ఉంటుందని లెక్కలు వేసుకుంటుందట ప్రభుత్వం. ఏడాది తర్వాత అయినా బెనిఫిట్స్ ఎలా సెటిల్ చేస్తామని చర్చోపచర్చోలు జరుపుతుందట.

## అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదు

-మొదటిపేజీ తరువాయి



వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు. అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమీ ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ధి పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

**కేటీఆర్ ఏమన్నారంటే?**

కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.

## న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

-మొదటిపేజీ తరువాయి



వల్ల వివాదంలో చిక్కుకున్న ఇరువర్గాలకూ ఉపయోగకరంగా ఉంటుంది. అందుకు కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ నిర్వాహకులను అభినందిస్తున్నా. మీడియేషన్, ఆర్బిట్రేషన్‌ను సమన్వయం చేస్తే సమస్యలు, వివాదాలను వీలైనంత వేగంగా పరిష్కరించొచ్చు. %ఋూవీజ% అనేది తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు. దేశం మొత్తానికి ఈ సెంటర్ ఉపయోగపడుతోంది. ఐఏఎమ్‌సీని గ్లోబల్ ఇన్వెస్టర్లు, బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే పరిమితం చేయొద్దు. కామన్ మ్యాన్, చిన్న సంస్థలకూ దీని సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ నగరం ఉండటం గర్వకారణం. ఆర్బిట్రేషన్ సేవలను పేదలకూ అందుబాటులోకి తీసుకురావడంపై మరో సదస్సు నిర్వహించాలని కోరుతున్నా" అని అన్నారు.

## డిసెంబరు 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు



-మొదటిపేజీ తరువాయి

నోటిఫికేషన్ పేరుతో రైతులను దగ్గర నుంచి మాజీ మంత్రి హరీశ్‌రావు భూములు కొనుగోలు చేశారనేది స్పష్టమవుతోందని తెలిపారు. భూములు తీసుకుని నోటిఫికేషన్‌ను రద్దు చేశారన్నారు. కానీ ఇందుకు చాలా పెద్ద ప్రక్రియ ఉంటుందన్నారు. హరీశ్‌రావు నిబంధనల ప్రకారం కొనుగోలు చేశారో లేదో విచారణలో బయటికొస్తుందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఒక్కసారి నోటిఫికేషన్ జారీ చేశాక రద్దు చేయడం అంత సులువైన పని కాదని, వైఎస్ రాజశేఖర్? రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోపన్‌పల్లి భూములను భూసేకరణ నోటిఫికేషన్ ద్వారా సేకరించారన్నారు. అవి ఇప్పటికీ ప్రభుత్వం పరిధిలోనే ఉన్నాయని గుర్తు చేశారు.

**నా స్థానం 11, భట్టి 2 వ స్థానం**

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడి డిసెంబరు 07 నాటికి ఏడాది పూర్తవుతున్నందున ఆలోగా మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో విద్యుత్ కమిషన్ నివేదిక, ఈ-కార్ అంశాలపై చర్చ ఉంటుందని వెల్లడించారు. రైతు, కులగణన సర్వేలు చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోందని తెలిపారు. ఆలోగానే ఆసరా పింఛన్లు, రైతు భరోసా అమలుకు ప్రక్రియ మొదలైనట్లు చెప్పారు. ప్రభుత్వంలో తాను 11వ స్థానంలో ఉన్నానని, రెండో స్థానంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నారంటూ మంత్రి పొంగులేటి జవాబిచ్చారు. పలుమార్లు కేటీఆర్? పొంగులేటిని 2 స్థానం మంత్రి అని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం తొందరపడటం లేదు : ప్రభుత్వం ఏ విషయంలోనూ తొందరపడటం లేదని మంత్రి పొంగులేటి చెప్పారు. అన్ని అంశాలపై పూర్తి ఆధారాలు సిద్ధమయ్యాకే చర్యలు ఉంటాయన్నారు. కేటీఆర్ అరెస్టు విషయమై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపణలపై ఆయన స్పందించారు. కేటీఆర్?పై కేసు నమోదు దస్త్రం గవర్నర్? వద్ద ఉందని తెలిపారు. వాళ్లు అనుకుంటే గవర్నర్? అనుమతి ఇచ్చేలా చూడొచ్చని మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి అన్నారు.

